అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 25 జూన్ 2024 పేజీలు : 04

వెలగపూడి సచివాలయంలో
ఆంధ్రప్రదేశ్ కేబినెట్ తొలి సమావేశం

- హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ తొలి సమావేశం దృశ్యం

ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త

వెలగపూడిలోని సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ తొలి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. సమావేశంలో వివిధ కీలక అంశాలపై చర్చ కొనసాగింది. జూలై 2వ వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి బడ్జెట్ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి చేసిన తొలి 5 సంతకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, పెన్షన్ల పెంపు, స్కిల్ సెన్సెస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో వైఎస్సార్ హెల్త్ వర్సిటీ పేరును ఎన్టీఆర్ యూనివర్సిటీగా మార్పు చేశారు.

కేబినెట్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఘనంగా గ్రామదేవతల పూజా కార్యక్రమాలు

రామగిరి, జూన్ 24 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో సోమవారం రెండు రోజులపాటు పరిటాల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల పూజా కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం దేవాలయాలలో పూజా కార్యక్రమాల నిర్వహణ అనంతరం సాయంత్రం ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ప్రతిమలతో పార్వేట ఉత్సవ కార్యక్రమం నిర్వహించి అమ్మవార్లను గ్రామంలో ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రకమంలో పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ ఇతర కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుక తవ్వకాలతో గుంతలమయమైన దృశ్యం

- పెన్నానది పరివాహక ప్రాంతంలో టిప్పర్ల జాతర
- అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయటంలో అధికార యంత్రాంగం విఫలం

అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో

పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఫలితంగా పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రిప్పర్లతో జాతరను తలపిస్తోందన్నది పలువురి వాదన. ఇసుక అక్రమరవాణాపై ప్రభుత్వం పటిష్టమైన విధానాన్ని అమలు చేయకపోవటం కారణంగా మామూళ్ల మత్తులో తూలుతున్న సంబంధిత అధికారుల అండదండలతో అక్రమ ఇసుకాసురులు ట్రాక్టర్లతో యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు బలంగానే వినిపిస్తున్నాయి.

మండల కేంద్రమైన పామిడి పెన్నాపరివాహక ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్న ఇసుకాసురులు పదులసంఖ్య ట్రాక్టర్లతో ఇసుకను యథేశ్చగా తరలిస్తున్నప్పటికీ సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బందికి నెలవారిగా మామూళ్ళను ముట్టజెప్పి పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను యథేశ్చగా కొనసాగించిన ఇసుకాసురులు ప్రస్తుత నేపద్యంలో ఏకంగా ట్రిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రకృతి ప్రసాందించిన ఇసుక కనుమరుగైతే భూగర్భజలాలు అడుగంటిపోయి రాబోవు కాలంలో త్రాగునీటి పథకాలకు ముప్పు వాటిల్లి చుక్కనీటి కోసం అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితులు నెలకొనడం ఖాయమని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పెన్నానది పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇసుక కోసం పెన్నానదిలోనికి ప్రవేశం లేదని గతంలో ప్రకటించిన అధికారులు పర్యవేక్షణను మరిచారాన్నది జగమెరిగిన సత్యం. పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రికి రాత్రి ట్రాక్టర్లతో భారీగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా నియత్రించాల్సిన అధికారయంత్రాంగం మీనవేశాలను లెక్కిస్తుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు చేపట్టి భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నెలకొనకుండా అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని మండల ప్రజలు కోరుతున్నారు.

పోలీసులు స్వాదీనం చేసుకున్న ట్రిప్పర్లు

పామిడి పెద్దవడుగూరు పోలీసుల దాడులు.. 16 ట్రిప్పర్ల స్వాదీనం

పామిడి పెన్నానది పరివాహక ప్రాంతం నుండి గత వారం రోజులుగా రోజుకు వంద ట్రిప్పర్ల ఇసుకను యథేశ ్చగా కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్నారని ఇసుక అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలంటూ స్థానిక ప్రజలు వత్తిడి తీసుకురావటంతో పామిడి పెద్దవడుగూరు పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించి ఇసుకను తరలిస్తున్న 16 ట్రిప్పర్లను స్వాదీనం చేసుకుని 9 ట్రిప్పర్లను పామిడి, 7 ట్రిప్పర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకాసురులపై పోలీసులు కేసు నయోదు చేసినట్లు తెలుస్తోంది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి శ్రీకారం

- ప్రజావేదిక పరిష్కారంలో 400 ఫిర్యాదులు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 400 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రశాంతంగా, శాంతియుతంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్‌ను ఎప్పటికప్పుడు ఫాల్‌అప్ చేయాలని, తక్షణమే స్పందించాల్సినవి, 24 గంటల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు ఆలస్యం కాకుండా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వికలాంగుల సమస్యలను వారి వద్దకే వచ్చి విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం నగరంలోని జీస్‌నగర్‌కు చెందిన రామాంజినేయులు మాట్లాడుతూ తాము నివసిస్తున్న ఇంటికి మున్సిపల్ రికార్డుల్లో రెండు వాటర్ ట్యాప్‌లు నమోదయ్యాయని కానీ వాస్తవంగా తమకు ఒకటి మాత్రమే వుందని మిగిలిన ఒకటి రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు వసంత్‌కుమార్, ఉపాధ్యక్షులు రాజేష్, కుందిర్పి మండల అధ్యక్షులు వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ 2022 ఆగస్టులో వేలాది మంది వికలాంగుల ఫించన్లను నిలిపివేశారని వాటిని పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డాక్టర్ రవికుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి రఘునాథరెడ్డి, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిటిసి వీర్రాజు, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిఒ అరుణకుమారి, మైండ్స్ డిడి నాగయ్య, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగునితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాసమస్య పరిష్కార వేదిక ద్వారా ప్రతి సమస్యా పరిష్కారం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ప్రజల నుండి వచ్చిన 106 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ గ్రామ, వార్డు సచివాలయాల నొడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నాఉ. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సమస్య పరిష్కరించాలని అవినీతిరహిత వ్యవస్థ లక్ష్యంగా పనిచేయాలని ఆదేశిస్తుందన్నారు. సోమవారం వచ్చే ఫిర్యాదులన్నీ కలెక్టర్‌తో పాటు డివిజన్ మండల స్థాయిలో అధికారులు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆర్జీదారుల ఆధార్ ఫోన్ నెంబర్ల ఆధారంగా సమస్య ఏ దశలో ఉందో తెలుసుకోనే అవకాశం ఉంటుందన్నారు. డయోరియా రహిత జిల్లాగా మర్చేందుకు అధికారులందరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కడా కూడా త్రాగునీరు కలుషితం కాకుండా, మురికినీటి గుంటలు లేకుండా పంచాయితీ, మున్సిపాలీటీ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య చర్యలను చేపట్టాలని ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద క్లోరిన్ టాబ్లెట్స్ వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయాలని విద్యాసంస్థలు, జనసమూహ కూడళ్లు, మార్కెట్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు లోపించకుండా చర్యలు చేపట్టాలని నీటి నిల్వలు ఉన్న చోట గంబూజియా చేపలను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా ఆరోగ్యం పట్ల పంచాయితీ, మున్సిపాలీటి కమిషనర్లు, ఇంజనీరింగ్ శానిటరీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నార. కలుషిత నీరు ఎక్కడ ఉండరాదని నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

- ప్రతి రైతుకు విత్తన కాయలు పంపిణీ చేస్తాం - విత్తన పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 24 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కుటాగుల్లరైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం సబ్సిడిపై అందించే వేరుశనగ విత్తన కాయలను రైతులకు ఎమ్మెల్యే చేతులుమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. రైతులకు మేలు చేసే ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని సమస్యలుపరిష్కరించడంలో పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకుంటామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులను పూర్తిగా విస్మరించిందని కందికుంట అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డ్రిప్, ఇరిగేషన్ పరికరాలు, భూసార పరీక్షలు చేసే కార్యక్రమాన్ని త్వరలోనే పూర్తి స్థాయిలో అమలుచేస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత రంగంగా వ్యవసాయ రంగాన్ని తీసుకుంటా మని నిజమైన రైతులకు ఇబ్బందులు వస్తే చూస్తూ ఊరుకోమన్నారు. అధికారులు మంచి సంకల్పంతో పని చేస్తే సత్ఫలితాలు మెరుగ్గా ఉంటాయన్నారు. రైతాంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా టిడిపి కూటమి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు విత్తన కాయలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
రాప్తాడు, పెద్దపప్పూరు, వజ్రకరూరు, బొమ్మనహాళ్, గుంతకల్ టౌన్, గార్లదిన్నె, నార్పల, సోమందేపల్లి, పెనుకొండ మరియు పరిగి.
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 27-06-2024న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.
: బ్యూరో : 9848997171
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

స్వేచ్ఛగా నిర్భయంగా సమస్యలు తెలియజేయండి..
చట్టపరిధిలో పరిష్కారం చూపుతాం : జిల్లా ఎస్పీ గౌతమిశాలి

2 ►

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జూన్ 24 ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం వాల్మీకి సర్కిల్ నుంచి అమరాపురం సర్కిల్ వరకు భారీ ర్యాలీకి నియోకజవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. మడకశిర ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా మడకశిరకు విచ్చేయనున్న మడకశిర ఎమ్మెల్య ఎంఎస్.రాజుకు ఘన స్వాగతం పలకడానికి మడకశిర నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, ఐదు మండలాలు, మున్సిపాలిటీకి సంబంధజంచిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, జెడ్పిటిసిలు, మ ఆజీ జడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు నియోజకవర్గ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కుటుంబ సాధజకార సారధులు, ఐటిడిపి నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో దోమల నివారణ చర్యలు

- మిలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేయించిన మలేరియా సబ్ యూనిట్ అధికారి

ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త

ఆదర్శ పాఠశాలలో దోమల నివారణ ద్రావణాన్ని పిచికారి చేయిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలతో పాటు హాస్టల్‌లోతు పాటు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బీసీ హాస్టళ్లలో దోమల నివారణ కోసం మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి మిలాదిన్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా ఆయన మలేరియా వర్కర్లతో ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ సందర్భంగా భక్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశస్తకుమారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గుంతలమయమైన రోడ్డును మట్టితో పూడ్చిన నాయకులు

అమరాపురం, జూన్ 24 ప్రభాతవార్త

గుంతలను జెసిబితో పూడ్చుతున్న దృశ్యం

మండలంలోని తమ్మడేపల్లి గ్రామం వద్ద అమరాపురం నుండి కర్ణాటక సరిహద్దు బాగేపల్లికి వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పనులు పూర్తికాక గత ఆరు సంవత్సరాలుగా గుంతలమయంగా మారింది. దీంతో స్పందించిన మాజీ ఎంపిటిసి చంద్రప్ప, పంచాయతీ టిడిపి కన్వీనర్ హెచ్‌పి హనుమంతరాయ, టిడిపి బూత్ కన్వీనర్ మారుతి, కాంతరాజు, ఎస్‌కె కృష్ణమూర్తి, రెడ్డి, తదితరులు సొంత ఖర్చుతో జెసిబి ఏర్పాటు చేసి తమ్మడేపల్లి వద్ద గుంతలమయమైన రహదారికి మరమ్మతులు చేపట్టారు. గుంతలకు మట్టి వేయించి రోడ్డును చదును చేయించారు.

26న మడకశిరలో జరిగే విజయోత్సవ ర్యాలీకి తరలిరండి

అమరాపురం, జూన్ 24 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం పట్ల ఈ నెల 26వతేదీన మడకశిరలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు అమరాపురం మండల కన్వీనర్ గణేష్, ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటిసారిగా మడకశిరకు విచ్చేస్తున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు స్వాగతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కావునా నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, జెడ్పిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గంలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సోషియల్ మీడియా కో ఆర్డినేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త

గత ఏడాది ఖరీఫ్‌లో పంటలు సాగుచేసి ఆర్థికంగా నష్టపోయన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతుసంఘంఆధ్వర్యంలో తహశీల్దార్‌భారతికి వినతిపత్రం అందచేశారు. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రకటించిన మేరకు 20 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల, మల్లికార్జున, మల్లేష్, శ్యామల, చిన్నమారెన్న, పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం అంద చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20వేలు రైతుల ఖాతాలకి జమ చేయాలి

- ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున

డి.హీరేహాళ్, జూన్ 24 ప్రభాతవార్త:

తహాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున

ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతుల ఖాతాలకి జమా చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయంలో ఆయన తహాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023ఖరీఫ్ రబీ సీజన్లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సకాలంలో వర్షాలు రాక అతివృష్టి, అనావృష్టి వల్ల సాగుచేసిన వేరుశెనగ, పప్పుసెనగ, మిరప, ఆముదం, పత్తి, సజ్జలు, మొక్కజొన్నలు అనేక పంటలు పూర్తిగా నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 2023లో 28 మండలాలను, రబీ సీజనోన్ల 14మండలాలు కరువు మండలాలుగా ప్రకటించిన కరువు నివారణను రృత్యేకంగా నిధులు కేటాయించలేదని, తక్షణమే నిధులు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేసి 2023ఖరీఫ్ రబీలో పంటలో సాగుచేసి నష్టపోయిన రైతులకు పంటల బీమా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాడనికి సహకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే రైతు ఖాతాల్లోకి జమ చేయాలని, 2023ఖరీఫ్ రబీ పంటల బీమా ప్రకటించాలని, పెట్టుబడి సాయం కుటుంబం ఆధారంగా కాకుండా ఎకరాల ఆధారంగా ఎకరాకు రూ.10వేలు, పది ఎకరాలకు ఇవ్వాలన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్కు జీఎస్టీ రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 90%సబ్సిడి ఇవ్వాలని, జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని, వ్యవసాయ పంప్‌సెట్‌లకు మీటర్లు బిగించే జీఓ నెంబర్ 22ను రద్దుచేయాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.లోకేష్, సోమలాపురం గంగాధర, వీరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్స్‌మరియు బుక్స్ పంపిణీ

కణేకల్లు, జూన్ 24 ప్రభాతవార్త:

పుస్తకాలను అందిస్తున్న తెదేపా నాయకులు

మండల పరిధిలోని మాల్యం గ్రామంలో ఉన్న హైస్కూల్‌లో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుక్స్ మరియు బ్యాగ్స్‌ను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు స్కూలు ప్రారంభంలోనే బుక్స్ మరియు బ్యాగ్స్ పంపిణీ చేయడం ద్వారా విద్యార్థులు చదువులకు ఎలాంటి ఆటంకం రాకుండా సజావుగా కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శరభన్నగౌడు, ప్రభాకర్, కృష్ణారెడ్డి, క్రిష్టప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

రాయదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మహాజననేత ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 30వ మాదిగల ఆత్మగౌరవ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జూలై 7వ తేదీన మాదిగల ఆత్మగౌరవ కవాతు నిర్వహిస్తున్నట్లు ఈ కవాతును విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఏపి ఎన్‌జీఓ భవనంలో ఐదు మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల జూలై 7వ తేదీన వరంగల్ మాదిగల ఆత్మగౌవ కవాతును జయంప్రదం చేయాలని, మండలాల పరిధిలో గల అన్ని గ్రామాలలో జెండా దిమ్మెలు నిర్మించాలని, మాదిగలను చైతన్యవంతం చేసి కవాతును పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిస్ జిల్ల ప్రధాన కార్యదర్శి పిఆర్ పెన్నప్ప మాదిగ, ఎంఆర్‌పిఎస్ తాలుకా ప్రధాన కార్యదర్శి శిరిగేదొడ్డి తిప్పేస్వామి, ఎంఆర్‌పిఎస్ నాయకులు కోటి, వన్నూరప్ప, మల్లేష్, రాము, నందీష్, ఏసేపు, ఆనంద్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులకు నీటి సౌకర్యం కల్పించిన తెదేపా నాయకులు...

గుమ్మఘట్ట, జూన్ 24 ప్రభాతవార్త:

బోరును మరమ్మతులు చేయిస్తున్న తెదేపా నాయకులు

మండల పరిధిలోని బిటిపి గ్రామంలో నీటి మోటారు చెడిపోయి గ్రామస్థులు ఇబ్బందులను తెలుసుకుని తెదేపా నాయకులు అధికారుల దృష్టికి తీసుకుపోయి నీటి మోటారును మరమ్మతులు చేయించి గ్రామస్థులకు నీటిని అందించారు. అలాగే గ్రామానికి సంబంధించిన అన్ని సౌకర్యాలు, ఇబ్బందులను గుర్తించి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న క్రిష్ణ, జిల్లా అధికార ప్రతినిధి ఆంజినేయులు, గొల్ల తిమ్మన్న, మంజునాథ, నాగరాజు, బెస్త మూర్తి, శివ, జయరామరెడ్డి తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాంగులు,పుస్తకాలు పంపిణీ

గుమ్మఘట్ట, జూన్ 24 ప్రభాతవార్త:

పుస్తకాలు, బ్యాగులు అందిస్తున్న తెదేపా నాయకులు

మండల పరిధిలోని బేలోడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు బేలోడు సంజీవ సోమవారం పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాద్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయుడు నాగరాజు, ఉపాద్యాయుల బృందం మరియు గ్రామ పెద్దలు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముకుంటున్న ప్రైవేట్ పాఠశాలలు...

రాయదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త:

పాఠ్యపుస్తకాలను పరిశీలిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు...

పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలు యజమానులు వారి భవనాల ఫోటోలను వారి పేర్లను పాఠ్యపుస్తకాలు మీద వేయించుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక రేటు ఉంటే వారు స్కూళ్లలో ఒకరేటు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని ఏవిఆర్ స్కూల్ వద్ద విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల పుస్తకాలను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఏవిఆర్ స్కూళ్లలో రెండు క్లాస్ పుస్తకాలకి రూ5,600డబ్బులను వసూలు చేస్తున్నారన్నారు. ఇదేమిటని స్కూల్ హెచ్ఎంను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని మండిపడ్డారు. పాఠ్యపుస్తకాలను అండడి సరుకులకు అమ్ముతున్న కార్పొరేట్ ఏవిఆర్ స్కూల్‌లను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ2 రమేష్‌తో కలిసి సీజ్ చేయించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో డబ్బులను రక్తం పీల్చుకుంటూ అత్యధికంగా పీజులను వసూలు చేస్తున్నారనానరు. అసైన్మెంట్ పుస్తకాలు ఒక రేటు సిబిసి పుస్తకాలు అనీ ఒక రేట్లు, రెండవ క్లాస్‌కి రూ.5,600నుండి మొదలుకొని రూ7,500, రూ.8,500వరకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని తెలిపారు. వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠ్యపుస్తకాల మీద ఏ రేటు ఉంటే ఆ ప్రకారమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా విద్యాశాఖ అధికారులు చూడాలని విద్యార్థి సంఘాలు తెలియజేశారు. లేని పక్షంలో ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలను అమ్మి సొమ్ము చేసుకుంటామంటే ప్రత్యక్షంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజి, ఎన్‌యూఐ తాలుకా అధ్యక్షులు అనిల్‌కుమార్ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు... ఎంఈఓ

రాయదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలైన వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంఈఓ నాగమణి హెచ్చరించారు. సోమవారం ఆమె స్థానిక ఎంఈఓ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. తాను ప్రైవేటు కళాశాలలకు ఒత్తాసు పలుకుతున్నానని విద్యార్థి సంఘాలు ఆరోపించడం తగదన్నారు. నేను కలెక్టర్ మీ కోసం కార్యక్రమంలో ఉన్నసమయంలో ఏవిఆర్ స్కూలలో పుస్తకాలు అమ్ముతున్నట్లు ఫోన్లో సమాచారం వచ్చిందని, నా దృష్టికి వచ్చిన ఈ సమస్యను పై అధికారులకు సమాచారం అందించి శాఖ పరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఏ పాఠశాలలో కూడా పుస్తకాలు కానీ, పెన్నులు కానీ అమ్మకూడదని నిబంధనలు ఉన్న విషయాలను ఇంతకు ముందే వారికి అవగాహన కల్పించడం జరిగిందని, కానీ వారు ఈ నిబంధనలు ఉల్లంగించి పుస్తకాలు, పెన్నులు అమినట్లైతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె సూచించారు. నాకు తమ దృష్టికి ఏ సమస్య వచ్చినా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే పాఠశాలలు పనిచేయాలని కోరారు.

ఘనంగా గంగమ్మ జాతర

కంబదూరు, జూన్ 24 ప్రభాతవార్త

గంగమ్మ జాతర కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో సోమవారం బెస్త కులస్తుల ఆధ్వర్యంలో గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. భక్తుల, ప్రజలు పెద్ద ఎత్తున గంగమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు కళశాలతో ఊరేగింపుగా వెళ్లి చెరువు కట్ట సమీపంలోని గంగమ్మ ఆలయంలోని ప్రత్యేక పూజకు నిర్వహించారు. ఈ జాతరతో పురవీధుల గుండ ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది.

యాజమాన్యాల పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం

కంబదూరు, జూన్ 24 ప్రభాతవార్త

రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖకార్యాలయంలో సోమవారం అనంతపురం రైతు శిక్షణ కేంద్రంకు సంబంధించిన డిడిఏ మద్దిలేటి, ఏడిఏ శైలజాకుమారి అధికారుల ఆధ్వర్యంలో వేరుశెనగ పంటలో విత్తన శుద్ధి, పంట మార్పిడి, ఇతర యాజమాన్య పద్ధతులపై స్థానిక రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులను శ్రీనివాసులు,జాఫర్, కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

చేనేత వృత్తి కథను యూటూబ్‌లో చిత్రీకరించిన చేనేత కార్మికుడు

- యూట్యూబ్‌ఫేల్డ్‌ని ప్రారంభిస్తున్న సంధారాఘవ

ధర్మవరం రూరల్, జూన్ 24 ప్రభాతవార్త

పట్టణంలోని ఒక చేనేత కార్మికుడు తాను చేస్తున్న చేనేత వృత్తిని వీడియోలో చిత్రీకరించి యూట్యూబ్‌లో సెండ్ చేయడంతో లక్షలాది మంది ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా యూట్యూబ్ న ఉంచి వచ్చిన షీల్డ్‌ను పట్టణ చేనేత ప్రముఖులు సంధ్యా రాఘవ, సంధ్యారవి, జింకా పురుషోత్తం వారిచే ప్రారంభింపజేశారు. అనంతరం ఆ చేనేత కార ఇమకుడు చేసిన కృషిని సంధారాఘవ, సంధారవి, జింకా పురుషోత్తం అభినందించారు. అనంతరం సందర్భంగా రాఘవ మాట్లాడుతూ.. దేశంలోనే రెండవ స్థానంలో ఉన్న పట్టు పరిశ్రమ అని, ధర్మవరం పట్టుచీరలకు ప్రపంచ వ్యాయప్తంగా ఓ మంచి గుర్తింపు పొందిందని, పట్టుచీరను తయారు చేయుటలో చేనేత కార్మికుని కష్టం, శ్రమ, నైపుణ్యత, పని విధానమును వీడియో ద్వారా యూట్యూబ్‌లో చిత్రీకరించి లక్షలాది మంది చూడడం నిజంగా గర్వించ దగ్గ విషయమని తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తాను రాష్ట్ర మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ద్వారా పరిష్కరించేటట్లు పూర్తి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

యూటూబ్ షీల్డ్‌ను చూపుతున్న దృశ్యం

స్వేచ్ఛగా నిర్భయంగా సమస్యలు తెలియజేయండి.. చట్టపరిధిలో పరిష్కారం చూపుతాం

- జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి

స్వేచ్ఛగా, నిర్భయంగా సమస్యలు తెలియజేయాలని, వాటికి చట్టపరిధిలో పరిష్కారం చూపుతామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను శ్రీఘ్రంగా, నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ బుధవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్‌గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ 79 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పో లీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీచేశారు. ప్రజాఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యతఇవ్వాలని సూచించా రు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎస్‌బి సిఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు గ్రంథాలయంలో సామగ్రి దోపిడి

కొత్తచెరువు జూన్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉన్న గ్రంథాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు వివిధ సామాగ్రిని దొంగలిచడం జరిగిందని గ్రంథాలయ అధికారి జయరాం తెలిపారు.గ్రంథాలయంలో పనిచేస్తున్న స్వీపర్ మునీర్‌భాషను ఆదివారం రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు ఆయన బెదిరించి 24 ఇనుప కుర్చీలు,10 ఫైబర్ కుర్చీలు,నాలుగు సీలింగ్ ఫ్యాన్‌లు,మూడు ఐరన్ బుక్‌రాక్స్‌ను దొంగిలించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ మేరకు గ్రంథాలయ అధికారి జయరాం స్వీపర్ మునీర్ భాషలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సామాగ్రి విలువ దాదాపు 40 వేలు ఉంటుందని తెలిపారు.

తహశీల్దారుకు మీ కో సంలో భూమిపై ఫిర్యాదు చేసిన రైతన్నలు

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త

అర్జీ ఇస్తున్న రైతన్నలు

బెలుగుప్ప మండల కేంద్రంలో బి.మారెన్న, సుధ, విజయ్‌కుమార్‌లకు నారింజగుండ్ల పల్లిలో 2015 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన పి.నాగిరెడ్డితో 11.53 సెంట్ల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి తీసుకొచ్చిన భూ సర్వే చేపట్టినప్పుడు 5.53 సెంట్లు భూమి ఉందని పట్టా పాసు బుక్కులు అందజేశారు. వైఎస్ఆర్‌సిపి పట్టా పుస్తకాలను క్యాన్సిల్ చేసి పాత పట్టా పాసుపుస్తకాలే ఒరిజినల్‌గా ఉన్నాయని వాటిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని తహశీల్దారుకు మీకోసంలో ఫిర్యాదు చేశారు. వెంటనే తహశీల్దారు 20 రోజుల్లో మీకు వైఎస్ఆర్‌సిపి చేపట్టిన పట్టా పుస్తకాలు రద్దు చేసి పాత పట్టా పుస్తకాలే అందజేస్తామని తహశీల్దారు వారికి తెలిపారు.

శ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాల్లో రెండవ రోజు

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అవధూత శ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాల్లో రెండో రోజు ప్రత్యేక అభిషేకాలు, బిల్వ అర్చన, పల్లకి సేవ, సాయంత్రం స్వామివారికి శేషవస్త్రాలంకారణతో పవిత్ర దర్శనం, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి భక్తులు అధజక సంఖ్యలో దేవాలయానికి వెళజ్ల భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అందులో భాగంగా ఎరిస్వామితాత ఉట్ల తేరును పుర వీధుల గుండా మేళ తాళాలతో తీసుకెళ్లి ఆలయం దగ్గర 10 గంటలకు తేరును లాగుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

మెడ్‌ప్లస్.. మెడికల్స్ షాపును ప్రారంభించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి

ధర్మవరం రూరల్, జూన్ 24 ప్రభాతవార్త

మెడ్ ప్లస్ మెడికల్ షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని కొత్తపేటలో గల మెడ్ ప్లస్ మందుల షాపును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ ప్లస్ యాజమాన్యం వారు చిలకం మధుసూధన్‌రెడ్డికి

03ATP24_03ATP24.qxd 24-06-2024 PM 09:45 Page 1

ఎన్‌టిఏ అనంతపురం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

పివి.శ్రీనివాసులు

హెచ్.గోపాలప్ప

రామలింగయ్య

జి.శేషఫణి

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యాయ భవనంలో ఆదివారం నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అనంతపురం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్లుగా కె.హరికృష్ణ, జి.ప్రేమనాథరెడ్డి, బి.నాగేంద్ర, ఎస్.రాంభూపాల్‌రెడ్డి, ఆర్.నారాయణనాయక్, ఎస్‌విఎస్.శరత్ పవర్, జిల్లా అధ్యక్షులు పివి.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శిగా హెచ్.గోపాలప్ప, గౌరవాధ్యక్షులుగా పి.బాలసుబ్రహ్మణ్యం, సహాధ్యక్షులుగా ఎస్.వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా ఎ.ఆదిశేషయ్య, ఎస్.వేణుగోపాల్, బి.ఈరాలప్ప, టి.జోష్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఖలందర్, ఆర్థిక కార్యదర్శిగా పి.అల్లా బకాష్, కార్యదర్శిగా పి.వహీద్, కె.ఖాజావలి, పి.మహబూబ్ ఖాన్, బి.రాఘవేంద్ర, కె.శర్మాస్‌వలి, ఆర్.నాగరాజు, జె.తిమ్మరాజు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గం కూడా ఏకగ్రీవంగా ఎ న్నిక అయ్యింది. రాష్ట్ర కౌన్సిలర్లుగా శేష ఫణి, ముస్తాక్ అహ్మద్, బి.రాంప్రసాద్ జిల్లా అధ్యక్షులుగా ఎస్.రామలింగయ్య, ప్రధాన కార్యదర్శిగా జి.శేషఫణి, గౌరవాధ్యక్షులుగా ఎం.వేణుగోపాల్, సహాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్‌మూర్తి, ఉపాధ్యక్షులుగా పి.ఇర్షాద్ అహ్మద్, కాలువ మురళీ, అక్కులప్ప, సి.శివన్న, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఇ.హనుమంతు, ఆర్థిక కార్యదర్శిగా జి.శ్రీనివాసులు, కార్యదర్శులుగా కె.ఎస్.జవహర్‌కుమార్, పి.జయకృష్ణ, సి.జితేంద్ర, జి.శ్రీనివాసులు, కె.రంగస్వామి, బి.నరసింహమూర్తి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధజకారులుగా రాష్ట్రె ఆడిట్ కన్వీనర్ పి.బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అసోషియేట్ ప్రెసిడెంట్ ఎం.వేణుగోపాల్, ఎ న్నికల పరిశీలకులుగా రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, అదనపు ప్రధాన కార్యదర్శిగా గుత్తి ప్రేమ నాథ్‌రెడ్డి వ్యవహరించారు.

నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ విద్యా సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలమ్ముతున్న నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, ఏఐఎస్‌బి, బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సమైక్య నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా సోమవారం వారు నారాయణ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టా లని, పేర్లను ముద్రించి అమ్ముతున్న పుస్తకాలను, స్కూల్‌ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేస్, ఏఐఎస్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృద్ధి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను అమ్ముతున్నారని తెలి పారు. దీనిపై జిల్లాలో ఉన్న ఆర్ఐఓకి అనేకసార్లు వినతిపత్రాల ద్వారా ఆందో ళన కార్యక్రమాల ద్వారా ఆధారాలతో సహా అందజేశామన్నారు. ఈ కార్య క్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు మంజునాథ్, వంశీ ఆనంద్, పవన్, హర్ష, కార్తిక్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు,గిరి, సూర్య, శివ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు ఉండాల్సిన చోటు బడి మాత్రమే

- ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

శింగనమల, జూన్ 24 ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలు బడిలో మాత్రమే ఉండాలని, ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సోదనపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పదండి పోదం మన బడికి విద్యా ప్రవేశం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయురాలు రాధమ్మలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అట్టె రామాంజినేయులు, శివారెడ్డి, శంకర, ఆదినారాయణ, ఎరిస్వామి, గురుమూర్తి, రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందుకే బడిబయట పిల్లలను గుర్తించడానికి, వారిని బడిలో చేర్పించడానికి విద్యా ప్రవేశం కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బడి ఈడి పిల్లలు ఉండాల్సిన చోటు బడి మాత్రమేనని నియోజకవర్గంలోని బడి వయస్సు పిల్లలందరినీ బడిలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని ఆమె సూచించినట్లు ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగు, యూనిఫారం, బెల్టు, షూ, సాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రత్నమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్కియాడ్‌కు నిధులు విడుదల చేసే వరకు పోరాటం చేస్తాం.. సాకే హరి

మాట్లాడుతున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

స్కియాడ్‌కు నిధులు విడుదల చేసి పునః ప్రారంభించే వరకు పోరాటం చేస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు శ్రీకృష్ణదేవరాయ ఇన్‌స్ట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అకాడమీ కోచింగ్ సెంటర్‌కు వెంటనే నిధులు కేటాయించాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. అనేక ఏళ్లుగా పోటీ పరీక్షలు, నైపుణ్య శిక్షణ సదుపాయాలు కల్పించి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన స్కియాడ్ ప్రస్తుతం అంధకారంలో శిథిలావస్తకు చేరుకోవడం బాధాకరమాన్నరు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు కుళ్లాయప్ప, రామకృష్ణ, నాగరాజు, దిలీప్, నరేంద్ర, దొడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు, మారెప్ప, నారాయణస్వామి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల కొరడా

- 360 టన్నుల ఇసుకను తరలిస్తున్న 18 వాహనాలు స్వాధీనం

పెద్దవడుగూరు పోలీసు స్టేషన్‌లో అక్రమ ఇసుక రవాణా వాహనాలు

పెద్దవడుగూరు, జూన్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వం మారి పట్టుమని పండ్రెండు రోజులు కూడా కాకనే కొందరు అక్రమార్కులు ఇసుకపై కన్నేశారు. పెద్దవడుగూరు మండలం కొండూరు నుంచి పెద్ద ఎత్తున టిప్పర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తుండటంతో పోలీసులు కొరడా ఝుళిపించారు. అందరూ టోపీవాలాగా పిలుచుకునే పామిడికి చెందిన ఓ చోటా నాయకుడి ప్రమేయంతోనే ఈ ఇసుక దందా సాగుతున్నట్లు తెలుస్తోంది. దాడుల్లో భాగంగా పామిడికి పోలీసులు 11, పెద్దవడుగూరు పోలీసులు 7 వాహనాలను స్వాధీనం చేసుకొని ఆయా స్టేషన్లకు తరలించారు. ఈ అక్రమ రవాణాలో ప్రధాన పాత్రధారుడైన టోపీవాలాపై అధికార పార్టీకి చెందిన చాలా మంది నాయకులు మండి పడుతున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉన్న అతని వ్యవహార శైలిని అందరూ తప్పుపడుతున్నారు. పట్టుబడిన వాహనాలను జరిమానా విధించి గాని వదిలిపెట్టే ప్రసక్తి లేదని పోలీసులు పేర్కొంటున్నారు.

ఉద్యోగ మేళ విజయవంతం

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

స్థానిక కమలానగర్‌లోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో సోమవారం ఫస్ట్ స్టెప్ స్కిల్స్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఇందులో జస్టిస్ కన్‌స్ట్రక్షన్ స్కిల్ డిజైర్, హీరో మోటార్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. అరవై మంది విద్యార్థిని విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, ఆరు మంది ఉద్యోగులకు ఎన్నికయ్యారు. కళాశాల చైర్మన్ డా.ఎస్‌హెచ్.రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ డా.పి.దామోదర్‌రెడ్డి ఎన్నికైన విద్యార్థుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.షేక్షావలి, పవనకుమార్, వెంకటేశ్వర్లు, వెంకన్న, చలపతి తదితరులు పాల్గొన్నారు.

గీతా హోటల్ ఎం.హెచ్.పుల్లారెడ్డి మృతి

పుల్లారెడ్డి (ఫైల్‌ఫోటో)

పామిడి, జూన్ 24 ప్రభాతవార్త

గీతా హోటల్ పుల్లారెడ్డి (60) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొత్తపల్లికి చెందిన పుల్లారెడ్డి గత కొన్నేళ్ళుగా గీతా హోటల్‌ను నడుపుకుంటూ స్థానిక శ్రీ అనఘా ఆత్రేయ దత్త దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్నాడు. మృతుడు పుల్లారెడ్డి బార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుమారుడు, కుమార్తె సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కాగా వారు ఇతర దేశాల్లో విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో సతమతమవుతున్న పుల్లారెడ్డిని మూడురోజుల క్రితం హైదరాబాద్‌కు తరలించగా అక్కడి నందు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బందువులు తెలిపారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అల్లుడు మంజూనాథ్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ వైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, టిడిపి కన్వీనర్ జింకల రామకృష్ణ, పలువురు ప్రముఖులు పుల్లారెడ్డి మృత దేహానికి పూలమాలలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు.

మోస పూరిత వాట్సాప్ గ్రూప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి

అనంతపురం కల్చరల్, జూన్ 24 ప్రభాతవార్త

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ అనుబంధ సంస్థ, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ లిమిటెడ్, నకిలీ వాట్సాప్ గ్రూపులతో కంపెనీ, దాని అధికారుల వలె నటిస్తూ మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పట్ల అప్రమత్తతతో వ్యవహరిస్తూ, వారి బారిన పడకుండా ఉండాల్సిందిగా వినియోగదారులను హెచ్చరించింది. హెచ్‌డిఎఫ్‌సి సెక్యురిటీస్ పెట్టుబడి దారులందరూ స్టాక్ మార్కెట్‌లో సూచనాత్మకమైన, హామీ ఇవ్వబడిన లేదా గ్యారెంటీడ్ రాబడిని అందిస్తుందనే ఏదైనా స్కీమ్ లేదా ప్రోడక్ట్‌కు సబ్ స్క్రైబ్ చేయకుండా ఉండాలని కోరింది. తదుపరి సహాయం కోసం లేదా స్కామ్ గురించి నివేదించడానికి, హెచ్‌డిఎఫ్‌సి సెక్యురిటీస్ కస్టమర్ సర్వీస్ 022-39019400లో సంప్రదించాలని కోరారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

బుక్కరాయసముద్రం జూన్ 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ ప్రసన్నఆంజనేయ ఫర్టిలైజర్స్,శ్రీ బాలజీ ఎరువుల దుకాణాలను సోమవారం విజిలెన్స్ అదికారులు సబ్ ఇన్స్పెక్టర్ ఫనీంద్రనాథ్‌రెడ్డి,వ్యవసాయధికారి వాసుప్రకాష్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ఫర్టిలైజర్స్‌కు సంబందించి లైసన్స్‌లతోపాటు పలు రికార్డులను పరిశీలించి 2,23,400 రూపాయలు విలువ చేసే ఎరువులను పురుగుమందులను అమ్మకాలు జరగకుండ నిలుపుదల చేశారు.రికార్డులను సక్రమంగ నిర్వహించకపోవడంతో నిలుపుదల చేశారు.అనుమతి పత్రాలు లేకుండ అమ్మకాలు జరపడంతో నిలుపుదలచేసినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చు..ఎంపీపీ సునీత

సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, జూన్ 24 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చుని ఎంపీపీ సునీత అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబందిత వైద్యశాఖ ఆధ్వర్యంలో స్టాఫ్ డయేరియా పైన అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు ఎంపీడిఓ శోభారాణి,మండల వైద్యాదికారి స్వాతిలక్ష్మి ముఖ్య అథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు స్టాఫ్ డయేరియా కార్యక్రమం జూలై 1 నుండి ఆగష్టు 31 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం 5 సంవత్సరా ల్లోపు పిల్లలను ఆశావర్కర్లు ఇంటింటికి తిరిగి గుర్తించి వారికి ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ టాబ్లెట్లు 14 రోజుల వరకు పరిపడునవి అందజేయాలన్నారు. వాటితోపాటు పరిసరాల పరిశుబ్రత,వాటర్ లీకేజిలు,క్లోరినేషన్,హ్యాండ్‌వాష్, శానిటేషన్ వాటర్ టెస్టింగ్ మొదలగు వాటిపైన వివిద ప్రభుత్వ శాఖలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైద్య సిబ్బందితో పాటు,వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

రైతుల కోసం టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన 20వేలను తక్షణమే అందించాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

మాట్లాడుతున్న రైతు సంఘం నేతలు

అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలైన వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు రద్దు, రైతులకు అందిస్తామన్న రూ.వేల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అమలు చేయాలని, అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ.. జులై 27వ తేదిన రైతాంగ సమస్యలపై అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దారుకు వినతిపత్రం అందజేయాలని తీర్మానించినట్లు తెలిపారు. కౌలు రైతుల సాగు సాయం ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని పెరిగిన ఉత్పత్తి ఖర్చుల కనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు మూడు లక్షల వరకు వడ్డీ లేకుండా ఐదు లక్షల వరకు పావలా వడ్డీ బ్యాంకుల ద్వారా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి బండి రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.టి.రామాంజినేయులు, కైలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నీళపాల రామకృష్ణ, రాప్తాడు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి చలపతి, వెంకటరాముడు, నాయకులు బి.రామాంజినేయులు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయంను ప్రభుత్వం వెంటనే అందించాలి

- ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

డిటీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,జూన్24ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతులకు వెంటనే అందిచాలని కోరుతూ ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందజేయాలని కోరుతూ ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సంఘ సభ్యులతో కలసి డిటీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 2023 ఖరీఫ్‌లో తీవ్రమైన కరువు ఏర్పాడిసాలంలో వర్షాలు రవక అతివృష్టి, ఆనావృష్టి వల సాగుచేసిన పంటలు పూర్తిగా నష్టపవడం జరిగిందని వీటీతో పెట్టీన పెట్టుబడులు రాకపోవడంతో చేసిన అప్పులు ఏవిధంగా తీర్చలో తెలియక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని కావున ప్రభుత్వం రతులు అందిస్తాన్నా పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే అందించాలని ఆయన కోరారు. కరువు నివారణకు ప్రత్యేక నిధులు ప్రకటించాలన్నారు.పెట్టుబడి సాయం కుటుంబ ఆధారంగా కాకుండా ఎకరాల ఆధారంగా ఎకరాకు రూ.10వేలు చోప్పున 10 ఎకరాల వరకు ఇవ్వాలన్నారు. రైతులకు జీఎస్టిని రద్దు చేసి 90 శాతం సబ్సిడీతో డ్రిప్‌లు,స్ప్రింకర్లు అందించాలన్నారు.జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయలన్నారు. పెండింగ్‌లో ప్రాజెక్టులు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందివ్వాలన్నారు.జీఓ 22ను వెంటనే రద్దు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి,వెంకటేష్,మసూద్,గఫూర్.గౌస్‌ఫీరా తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని ప్రైవేట్,కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టండి

- ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాలా అధ్యక్షులు రమణ.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,జూన్24ప్రభాతవార్త:

అనంత జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యా వ్యవస్థల్లో జరుగుతున్న ఫీజు దోపిడిలను అరికట్టాలని ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాలా అధ్యక్షులు యు.రమణ, ఏపి ఎంఆర్‌పిఎస్,విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అనంత జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యా వ్యవస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడిలను ఆపాలని కోరుతూ ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాలా అధ్యక్షులు యు,రమణ ఆధ్వర్యంలో అనంతలో ఏపి ఎంఆర్‌పిఎస్, విద్యార్థి యువజన ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా యు.రమణ మాట్లాడుతూ ప్రైవేట్,కార్పోరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబ ందనలను తుంగలో తోక్కి ఇష్టారాజ్యంగా పుస్తకాల పేరుతోను, ఆడ్మిషన్ల పేరుతోను విద్యార్థుల తల్లిదండ్రుల్లతో అక్రమంగా వసూళ్లకు పాల్పడం జరుగుతుందని అనేక సార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాధు చేసిన ప్పటికీ వారు ఎటువంటీ చర్యలు తీసుకోలేదని కావున జిల్లాలో ప్రభుత్వ నిబం ధనలకు విరుద్ధంగా ఉన్న విద్యా సంస్థలపై విచారణ చేయించి చర్యలు తీసుకుని అదే విధంగా జిల్లా విద్య అధికారిపైన ఎంక్వైరి కమిటీ వేసి విచారణ చేయించి అనంతరం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి, చిన్నపెద్దన్న, నాగేష్,రాజు, గంగాధర్, రామకీష్ణ, జయప్రకాష్,మురళి,ఫకీరప్ప, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి తానేటీ వనిత పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

సురక్ష వృద్ధాశ్రమములో అన్నదానం చేస్తున్న వైసిపి నాయకులు

అనంతపురం రూరల్,జూన్ 24 ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ హోం మంత్రి తానేటీ వనిత నూరేళ్ల ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని వైసిపి నాయకులు శానం భాను,ప్రకాష్,సాకే రామాంజినేయులు, శానం హేమంత్,చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. సోమవారం మాజీ హోం మంత్రి తానేటీ వనిత జన్మదిన వేడుకల సందర్భంగా సురక్ష సమాజ్ వృద్ధాశ్రమములో వారు కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి ఆశ్రమము లోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి పుట్టీనరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర హోం మంత్రిగా పనిచేసిన తానేటీ వనిత రాష్ట్రం లో ఎక్కడ మహిళాలపై ఆరాచకలు,వేధింపులు,హత్యచారులు జరగకుండా మహి ళాలకు ఎంతో రక్షణ కల్పించడం జరిగిందన్నారు. అలాంటీ మాజీ హోం మంత్రి తానేటీ వనిత పుట్టీనరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతో షంగా ఉందన్నారు. తానేటీ వనిత నూరేళ్ల ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

సీటు వచ్చిన విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో జాయిన్ కావాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాలు/అంబేద్కర్ గు రుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5 తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం తరగతుల్లో సీటు పొందిన విద్యార్థులు తీసి స్టడీ క్యాస్ట్ సర్టిఫికెట్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బ్యాంకు పాస్‌బుక్ ఫస్ట్ పేజీ ఫోటోలు, ర్యాంక్ కార్డు, అలాట్‌మెంట్ కాఫీలతో సీటు వచ్చిన పాఠశాలల్లో ఆయా తరగతులలో ఈ నెల 25లోపు చేయాలని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎ.మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ విద్యార్థులు చేరకపోతే ఆ తర్వాత మెరిట్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల ఇప్పటికే సీటు వచ్చిన విద్యార్థులు గడువులోపు పాఠశాలల్లో చేరాలని కోరారు.

CHANGE OF NAME

I, CHEVULA LAKSHMI REDDY (OLD NAME), S/o Chevvu Subba Reddy, Door No. 8/18, Achanapalli (V), Rajampet (M), Annamaiah Dist - 516150, changing my name from CHEVULA LAKSHMI REDDY (OLD NAME) to **CHEVVU LAKSHMI REDDY (NEW NAME).**

బంధం బహిర్గతమైందని..బలవన్మరణమే శరణ్యమని..!

- అనాలోచిత నిర్ణయం..అర్ధాంతర మరణం..!- చాగళ్లు జలాశయంలో విగతజీవులై తేలిన వదిన, మరిది..!

వెలుపలికి తీసిన మహబూబ్ బాషా మృతదేహం, (ఇన్‌సెట్లో) మహబూబ్‌బాషా

నిజామా మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

నిజామా (ఫైల్‌ఫోటో)

తాడిపత్రి, జూన్ 24, ప్రభాతవార్త

వదిన, మరిది మధ్య బంధం అపవిత్రమైనదని తేలడంతో తలెత్తుకోలేమని తలచి వారిద్దరూ విగతజీవులైన సంఘటన పెద్దపప్పూరు మండలం చాగళ్లు వద్ద సోమవారం చోటు చేసుకుంది. తమ అనాలోచిత నిర్ణయంతో అర్ధాంతరంగా తనువులు చాలించి రెండు కుటుంబాలను విషాదానికి గురి చేశారు. పోలీ సులు తెలి పిన మేరకు వివరాలు...

తాడిపత్రి మండలం గన్నెవారిపల్లె కాలనీకి చెందిన మహబూబ్ బాషా(26), గుత్తి మండలం బేతాపల్లికి చెందిన నిజామా(35) వరుసకు మరిది, వదినలు అవుతారు. వివాహితైన నిజామా స్వగ్రామం గుంతకల్లు కాగా బేతాప

04ATP13_04ATP13.qxd 24-06-2024 PM 10:03 Page 1

నేడు అన్ని శాఖల అధికారులు సమావేశం కానున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 24 ప్రభాతవార్త

నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులతో అమిలినేని సురేంద్రబాబు స్థానిక ప్రజావేదిక ఆయన కార్యక్రమంలో నేడు సమావేశం కానున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి ఏం చేయాలి, ఏం చేస్తే బాగుంటుంది, పలు విషయాల పట్ల అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు.

సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

విద్యుత్ సమస్యను పరిష్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 24 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో స్థానిక 19వ వార్డు రాచప్పకుంట కాలనీలో ప్రజా సమస్యలపై దృష్టి సారించిన వార్డు అధ్యక్షులు మహేష్, రాచప్పకుంట, కన్నెప్లి రోడ్డులో కొంతకాలంగా విద్యుత్ దీపాల వెలగక చీకట్లో గడుపుతున్న కాలనీవాసులు, సమస్యను తెలుసుకుని ప్రజల వినతులపై స్పందించి వెంటనే కొత్త వీధిదీపాలను నాలుగుచోట్ల వేపించి సమస్య పరిష్కారంచేసిన వార్డుఅధ్యక్షులు మహేష్ హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు.

సురేంద్ర బాబు గెలుపును హర్షిస్తూ పూజలు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 24 ప్రభాతవార్త

పూజల అనంతరం ఆలయం నుంచి బయటకి వస్తున్న భక్తులు

సోమవారం మురుడేశ్వరం అలాగే గోకర్ణలో ఆ మహా శివునికి ప్రత్యేక పూజలు జరిపించి అమిలినేని సురేంద్ర బాబుకి ఇలాంటి మరెన్నో గొప్ప పదవులు ఆ శివుని ఆశీస్సులతో కలగాలని కోరుకుంటూ, సురేంద్రబాబు గెలుపుకై అహర్నిశలు కృషి చేసిన కళ్యాణదుర్గం టిడిపి కార్యకర్తలను కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు తన సేవలను ఎటువంటి ఆటంకం కలగకుండా కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి బాటలో నడిపించడానికి ఆ దేవుడి ఆశీస్సులు సురేంద్రాబుపై ఉండాలని కోరుకున్నారు.

మరొక కెనరా బ్యాంక్ బ్రాంచ్ కావాలి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన రైతులు

కుందుర్పి, జూన్ 24 ప్రభాతవార్త

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో 10 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. రైతులు కుందుర్పి మండలంలో కెనరాబ్యాంకు క్రాప్ లోన్లు 10 గ్రామ పంచాయితీ రైతులకు అందజేయాలంటే దాదాపు మూడు నెలలు పడుతుంది. ఇంతకు ముందు ఉన్న మంత్రి ఉషాశ్రీ చరణ్‌కి కుందుర్పి మండలంలోని రైతులు, ప్రజలు ఒక బ్రాంచ్‌కు ఖాతాదారులు ఎక్కువ ఉన్నాయని మాకు ఇంకో బ్రాంచ్‌ని ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ సానుకూలంగా స్పందించి, పెడచెవిన పెట్టారన్నారు. కావున సోమవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి గ్రామ ప్రజలు అందరూ కలిసి మాకు ఇంకొక బ్రాంచ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. కావున రైతులకు చాలా ఇబ్బంది ఉంది. కుందుర్పి మండలంలో ఇంకో బ్రాంచ్ ఏర్పాటు చేసి గ్రామ రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

బ్రహ్మసముద్రం జూన్ 23 ప్రభాతవార్త,

మీకోసం కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నూతన ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమంను నిర్వహించాలన్న అదేశాలను పాటిస్తు మండల స్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.

25 తేదిలోపు పాఠశాలలో చేరండి ప్రిన్సిపాల్ సత్యవతమ్మ

బ్రహ్మసముద్రం జూన్ 24 ప్రభాతవార్త,

మండంలోని బిఆర్ అంబెద్కర్ గురుకులంలో 5వ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశంకోసం బార్గ్‌సెట్ పరిక్షలు రాసి సీట్లు పోందిన విధ్యార్థులు ఈనెల 25తేదీలోపు పాఠశాలలోచేరాలని ప్రిన్సిపాల్‌సత్యవతమ్మ ఒక పత్రికా ప్రకటనలోతెలిపారు.పాఠశాలలో 25లోపు విధ్యార్థులుచేరకపోతే పరిక్షలు రాసి మార్కులు తక్కువ వచ్చిన విధ్యార్తులతో సీట్లు బర్థీచేస్తామని అన్నారు.

జూలై 1వ తేదీ నుండి స్టాప్ డయేరియాల్ ప్రోగ్రాం...

గుమ్మఘట్ట, జూన్ 24 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు...

జూలై1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు స్టాప్ డయేరియల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు సిహెచ్ఓ మురళీధర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ, ఐసిడిఎస్, ఏఈ ఆర్‌డబ్లుఎస్, ఏఈపిఆర్ అధికారులు మరియు ఈఓపిఆర్డీ సురేష్‌బాబుతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుండి 5సంవత్సరం లలోపు పిల్లలకు వచ్చే వీరోచనాలువల్ల ప్రాణాలుఅరికట్టాలని సూచించారు. ప్రతి 5సంవత్సరాలలోపు పిల్లలకు ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి సిబ్బంది సచివాలయంలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు అందించి అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది, పంచాయితీ శానిటేషన్ సిబ్బంది, వాటర్ డిపార్మెంట్ సిబ్బంది మంచి నీటి ట్యాంకులు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని, సూచించారు. ఈ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గృహ హింసకు వ్యతిరేకంగా నిలబడాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త

గృహ హింసకు వ్యతిరేకంగా నిలబడాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లామహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గృహహింసకు వ్యతిరేకంగా నిలబడ దామనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఐదుగురు మహిళల్లో కనీసం ఒకరు జీవితంలో ఎప్పుడైనా ఒకసారి గృహ హింసను ఎదుర్కొని వుంటారని, మన సమాజంలో మహిళలకు ఆత్మగౌరవం, రక్షణ కావాలన్నారు. గృహ హింస బాధితుల సహాయం కోసం మహిళా శిశు సంక్షేమశాఖలోని గృహ హింస విభాగాన్ని, ఉమెన్ హెల్ప్‌లైన్ 181కు సంప్రదించాలన్నారు. గృహ హింస నుండి ప్రతి ఒక్కరికి విముక్తి కల్పించాలని, ఇందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి బి.ఎన్.శ్రీదేవి, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్లు

ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్లు

లేపాక్షి, జూన్ 24 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గ పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్లు సిహెచ్ కళ్యాణి, భావన, బొల్లిపల్లి వినూత్న, దామెర హిమవంశీ, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, శుభమ్ నోఖ్వాల్ సోమవారం సందర్శించారు. వారికి ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవితి వినాయకుడు, 7 శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, అంతరిక్ష స్తంభం, దేవాలయంలోని చిత్రాలు, శిల్పాలు, తదితర వాటి చరిత్రను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆలయంలోని దుర్గా, వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని సత్కరించారు. వారి వెంట రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితరులు వున్నారు.

20కోట్లు విలువచేసే స్థలంలో వైసిపి అక్రమభవన నిర్మాణం

- చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు

అక్రమంగా నిర్మించిన వైసిపి కార్యాలయం , జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న టిడిపి నాయకులు.

పుట్టపర్తి రూరల్ జూన్ 24 ప్రభాతవార్త

సత్యసాయి విమానాశ్రయానికి అతి సమీపంలో నిర్మస్తున్న వైసిపి కార్యలయానికి ఎటువంటి అనుమతులు లేవని తగిన చర్యలు తీసుకొవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి గ్రామ పొలం సర్వేనంబరు 666-1 ఏ లో 1.30 ఎకరములు 666-7లో 0.30 సెంట్లు స్థలంలో వైసిపి కార్యలయం కోసం ఇంద్రభవనం తలపించే విధంగా అక్రమంగా నిర్మిస్తున్నారన్నారు.ఈ భవన నిర్మాణం దాదాపు పూర్తి కావస్తోందని.దీనికి విమానాశ్రయం అథారిటీ వారిచే కాని,మున్సిపాలీటీ వారిచే కాని,పుడా వారి నుండి ఎటువంటి అనుమతులు లేమన్నారు.విమానాశ్రయానికి 200 మీటర్ల దూరంలో ఎలాంటి కట్టడాలు ఉండకూడదనే నిబంధనలను ఉల్లంఘించి ఈ అక్రమ కట్టడం జరిగిందన్నారు.వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సుమారు 20 కొట్లు విలువ చేసే భూమిని వైసిపి పార్టీ కబ్జా చేసిందన్నారు. ఎలాంటి కట్టడాలు నిర్మించడానికి రెవెన్యూ వారి హెచ్చరిక బోర్డును ఖాతరుచేయకుడా దౌర్జన్యంగా రాజమహల్ నిర్మించారన్నారు. తక్షణమే తగిన చర్యలు తీసుకొవాలని జాయింట్ కలెక్టర్‌ను కొరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫి, సత్యనారాయణ, మనోహర్,తిరుపాల్ పాల్గొన్నారు.

ఉరవకొండ ప్రాంతంలో అధికమవుతున్న డయేరియా..!

- చికిత్స కోసం రోజూ పదుల సంఖ్యలో ఆసుపత్రుల్లో చేరుతున్న రోగులు - ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ, గ్రామీణ ప్రాంత రోగులు - తాగునీరు, ఆహారం కలుషితం అవుతుండటమే కారణమంటున్న వైద్యులు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతిసార రోగులు, రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రి దృశ్యాలు

ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో డయేరియా (అతిసారం) అధికమవుతోంది. వాంతులు, విరేచనాలతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పదులసంఖ్యలో రోగులు ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రితోపాటు వివిధ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు చుట్టుపక్కల మండలాలకు చెందిన బాధితులు అనేకమంది గత నాలుగైదు రోజులుగా వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చేరుతుండటంతో ఉరవకొండలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రితోపాటు ఇతర ప్రైవేటు ఆసుపత్రులు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లతో కిటకిటలాడుతున్నాయి. డయేరియా ఒక్క సారిగా విజృంభిస్తుండటానికి కారణాలను పరిశీలిస్తే ఉరవకొండతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా మారిపోవడమే కారణమని తెలుస్తోంది. ఆర్‌డబ్ల్యూఎస్ స్కీముల దా్వరా నీటి సరఫరా సక్రమంగా, క్రమం తప్పకుండా జరుగకపోవడంతో ప్రజలు బోర్లు, బావులు, ఇతరత్రా నీటి నిలువ ప్రదేశాల నుండి నీటిని తెచ్చుకొని తాగుండటంతో వారు డయేరియా బారిన పడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఉరవకొండ పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాల్లో అంతర్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ కనీసం నెలకు ఒకరోజు కూడా సరిగ్గా రక్షిత మంచినీటి ప్రజలకు అందించడంలో ఎక్కువగా విఫలమవుతోంది. దీంతో ప్రజలు తప్పక కుళాయి నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచుకొని తాగుతుండటంతో ఆ నీటిలో పురుగులు పడటం, వైరస్ ఉత్పన్నమై రోగాల బారిన పడాల్సి వస్తోందని తెలుస్తోంది. మరికొందరు శుద్ధనీటి జల కేంద్రాల నుండి నీటిని తెచ్చుకొని తాగుతుండగా ఆ నీటిని గత ఐదారు నెలలుగా డిమాండ్ పెరుగడంతో నీటిని సరిగ్గా శుద్ధి చేయడంలేదని కొందరైతే విచ్చలవిడిగా ముందులు కలుపుతున్నారని తెలుస్తోంది. డయేరియా బారిన పడిన పెద్దలు త్వరగానే కోలుకొంటున్నా పిల్లలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని సమాచారం.

మూత్ర, మల విసర్జన తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలి :

మూత్ర, మల విసర్జన తరువాత, భోజనం తినడానికి ముందు ప్రతి ఒక్కరూ తప్పక చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. అంతే కాకుండా ఆహార పదార్థాలను కూడా వేడిగా ఉన్నపుడే భుజించాలని ఫ్రిజ్జులు, ఇతరత్రా వాటిలో రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, తోపుడు బండ్లు, రోడ్లపై దుమ్ము, ధూళి మధ్య విక్రయించి పదార్థాలను భుజించరాదని అన్నారు. అజాగ్రత్తగా వ్యవహరిస్తే డయేరియాతో మరణాలు కూడా సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఉషాశ్రీ చరణ్

మాజీ సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న ఉషాశ్రీ చరణ్ దంపతులు

అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో

నేడు సోమవారం బెంగుళూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి పెనుకొండనియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఇన్‌చార్జ్ కెవి.ఉషాశ్రీ చరణ్ దంపతులు కలిసి స్వాగతం పలికారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- అదనపు ఎస్పి ఎన్ విష్ణు

ముఖాముఖి నిర్వహిస్తున్న అదనపు ఎస్పి ఎన్ విష్ణు.

పుట్టపర్తి రూరల్ జూన్ 24 ప్రభాతవార్త

ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి పిరష్కరానికి సంబంధించిన పోలీసులు తగు చర్యలు తీసుకొవాలని జిల్లా అదనపు ఎస్పి ఎన్ విష్ణు పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు ఎస్పి ఎన్ విష్ణు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఫిర్యాదులు స్వీకరించి బాధితులతతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వివిధ సమస్యలపై 21 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణిత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ శ్రీహర్ష సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారుకు మీ కో సంలో భూమిపై ఫిర్యాదు చేసిన రైతన్నలు

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త

అర్జీ ఇస్తున్న రైతన్నలు

బెలుగుప్ప మండల కేంద్రంలో బి.మారెన్న, సుధ, విజయ్‌కుమార్‌లకు నారింజగుండ్ల పల్లిలో 2015 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన పి.నాగిరెడ్డితో 11.53 సెంట్ల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి తీసుకొచ్చిన భూ సర్వే చేపట్టినప్పుడు 5.53 సెంట్లు భూమి ఉందని పట్టా పాసు బుక్కులు అందజేశారు. వైఎస్ఆర్‌సిపి పట్టా పుస్తకాలను క్యాన్సిల్ చేసి పాత పట్టా పాసుపుస్తకాలే ఒరిజినల్‌గా ఉన్నాయని వాటిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని తహశీల్దారుకు మీకోసంలో ఫిర్యాదు చేశారు. వెంటనే తహశీల్దారు 20 రోజుల్లో మీకు వైఎస్ఆర్‌సిపి చేపట్టిన పట్టా పుస్తకాలు రద్దు చేసి పాత పట్టా పుస్తకాలే అందజేస్తామని తహశీల్దారు వారికి తెలిపారు.

శ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాల్లో రెండవ రోజు

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అవధూత శ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాల్లో రెండో రోజు ప్రత్యేక అభిషేకాలు, బిల్వ అర్చన, పల్లకి సేవ, సాయంత్రం స్వామివారికి శేషవస్త్రాలంకారణతో పవిత్ర దర్శనం, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి భక్తులు అధజక సంఖ్యలో దేవాలయానికి వెళజ్ల భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అందులో భాగంగా ఎరిస్వామితాత ఉట్ల తేరును పుర వీధుల గుండా మేళ తాళాలతో తీసుకెళ్లి ఆలయం దగ్గర 10 గంటలకు తేరును లాగుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

మెడ్‌ప్లస్.. మెడికల్స్ షాపును ప్రారంభించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి

ధర్మవరం రూరల్, జూన్ 24 ప్రభాతవార్త

మెడ్ ప్లస్ మెడికల్ షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని కొత్తపేటలో గల మెడ్ ప్లస్ మందుల షాపును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ ప్లస్ యాజమాన్యం వారు చిలకం మధుసూధన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. తదుపరి దేవుని చిత్రపటాలకు పూజలు చేయించారు. అనంతరం చిలకం మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ.. ధర్మవరంలో మూడో బ్రాంచ్ మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభం పట్ల తనకెంతో సంతోషంగా ఉందని, ఇప్పటికే పట్టణంలో ఈ మెడికల్ షాపుకు మంచి గుర్తింపు ప్రజల ద్వారా లభించిందని తెలిపారు. రాయితీతో కూడిన మందులు కూడా లభించడం పేదలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గతంలో మందులు కావాలి అంటే కర్నూలు, అనంతపురం, బెంగుళూరుకు వెళ్లే వాళ్లమని, ఇప్పుడు ఏ మందులు కావాలన్నా కూడా మెడ్ ప్లస్‌లో దొరకడం ధర్మవరం ప్రజల అదృష్టం అని తెలిపారు. వీరి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడ్‌ప్లస్ యాజమాన్యం, సిబ్బంది, జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు కొత్తపేట ప్రజలు పాల్గొన్నారు.